గడిచిపోతుంది. ఒకటే ఉరుకులు పరుగులు. అన్నట్టు.. నీకు గుండెలు పగిలే విషయం ఒకటి చెప్పనా?''

''ఏంటది?''

''మా రూమ్‌మేట్స్ లీనా, మేఘన సిగరెట్లు కాలుస్తారు తెలుసా? వీకెండ్స్‌లో డ్రింక్ కూడా చేస్తుంటారు''

''నీ సంగతి...?''

''ఇప్పటివరకైతే లేదు. కానీ, ఎక్కువకాలం రెసిస్ట్ చేయ లేననుకుంటా. ఆ ఒత్తిడి తట్టుకోవడం కష్టం'' కవ్విస్తున్న ట్టుగా అంది.

రెసిస్ట్ చేయలేకపోయిందని తర్వాత దానిని చూసిన ప్పుడు అర్థమైంది. మన బలహీనతలు, తప్పులు.. అన్ని టికీ పని ఒత్తిడిని, టెన్షన్‌ని సాకుగా చూపించేవాళ్ల జాబితా లోకి ధీర కూడా చేరిపోయింది. తర్వాత కొన్నాళ్లకి ఓరోజు ఫోన్ చేసింది.

''అమ్మా.. నేను ఫ్లాట్ మారదామనుకుంటున్నా!''

''ఎందుకే? రెంట్ ఎక్కువ అవదూ ఒక్కదానికి?''

''మా రూమ్‌మేట్స్ ఇద్దరికీ బాయ్‌ఫ్రెండ్స్ ఉన్నారు. వీకెండ్‌కి వాళ్లు ఫ్లాట్‌కి వస్తుంటారు. నాకు ఎంబరాసింగ్‌గా ఉంటోంది. అందుకే మారదామని అనుకుంటున్నాను. శాలరీలో కొంత హైక్ కూడా వచ్చిందిలే!''

''అయినా.. వాళ్లు అలా ఫ్లాట్‌కి రావడం ఏమిటి?''

''వాళ్ల లైఫ్.. వాళ్ల ఇష్టం!''

ధీర చెప్పింది విన్న తర్వాత ధీర గురించి, ధీర జీవితం గురించి ఏదైనా అనుకోవాలన్నా, ఆలోచించాలన్నా భయం వేసింది. ఏదీ ఎక్కువ ఆలోచించలేకపోవడం కన్నా ఉత్తమం ఇంకోటి లేదనిపించింది. పెళ్లి చేసేస్తే నా బాధ్యత కొంత తీరిపోతుందని ఆ ప్రయత్నాలు చేస్తే.. అసలు పెళ్లే చేసుకోనని చెప్పేసింది.

ఏదన్నా చెప్పబోతే..

''నా పెళ్లి గురించి నాకులేని బాధ నీకెందుకు?'' అంటుంది.

అది బాధపడొద్దు అన్నంత మాత్రాన బాధ లేకుండా పోతుందా? దాన్ని ఒంటరిగా ఎలా వదిలి వెళ్లాలనే దిగులు లోపల ఎక్కడో పేగుల్ని మెలిదిప్పి.. పైపై కిపాకి నా మొహంలో దూరి.. నా మొహంలో కాంతిని, వెలుగుని, నా నవ్వుని నాకు దూరం చేసిం దని.. నేను నవ్వే నవ్వుల్లో, నేను మాట్లాడే మాటల్లో నేను లేని ఒక శూన్యంలోకి నన్ను విసిరేసిందని చెబితే దానికి అర్థం అవుతుందా? ఎక్కడ ఉన్నా ఏ పని చేస్తున్నా ముప్ప య్యేళ్లు దాటుతున్నా.. దానికి ఇంకా పెళ్లి కాలేదని ఆలో చన వస్తేచాలు.. చేతిలో ఉన్న పని అలాగే వదిలేసి ఉండి పోతున్నానన్న నిజం దానికి ఎలా చెప్పను? ఎవరిదన్నా పెళ్లి అని వింటే సంతోషించే బదులు.. ఒక దుఃఖసము ద్రంలో మునిగిపోతున్నానన్న విషయం దానికి ఎలా చెప్పను? నా దుఃఖం నేనే మోసి.. దాని దుఃఖమూ నేనే మోసి.. నేనేమన్నా దుఃఖ నదినా అందరి దుఃఖాలు మోయడానికి? కానీ అది ఎవరు? పరాయిదా? దాని తాలూకు దుఃఖం నా దుఃఖం కాకుండా పోతుందా?

ఎందుకు మనుషులు తమ జీవితానికంతా ఒక్కళ్లనే కేంద్రంగా చేసుకుని బతుకుతుంటారు? ఆ ఒక్క బంధంలో ఏదన్నా తేడా వస్తే తలకిం దులు అయిపోతుంటారు? ఇది ముందే తెలిస్తే నా జీవితాన్ని ధీర చేతుల్లో పెట్టేదాన్నా?

పలుచని మొహంతో.. మొహంలో సిగ్గు, వినయం కలగలిసిన నవ్వుతో అరవిరిసిన నంది వర్ధనంలా ఎంత మనోహరంగా ఉండేది ధీర. ఇంటికి చుట్టాలు ఎవరన్నా వస్తే తుర్రుమని లోప లికి పరిగెత్తుకుని వచ్చి తన చాటున దాక్కునే ధీరే నిన్న మొన్నటి వరకూ గుర్తొచ్చేది. బొంబాయి వెళ్ల డానికి రైలు ఎక్కినప్పటి దాని దిగులు మొహం ఇంకా కళ్లముందు కదలాడుతూనే ఉంది. కానీ, తర్వాత తర్వాత దాని మొహంలో నేవళం, మృదుత్వం పోయి ఏమాత్రం సున్నితత్వం లేని ఒకలాంటి గండుమొహం.. ఎప్పుడు? ఎక్కడి నుంచి వచ్చిచేరిందో గుర్తురావడం లేదు.

చెల్లెలి కొడుకు కిరణ్ ఏడాది కిందట అన్నమాట గుర్తొచ్చింది. పెళ్లిచూపులకి వెళ్లివచ్చిన కిరణ్‌ని..

''అమ్మాయి ఎలా ఉంది'' అని అడిగింది ఒకసారి.

''నాకు ఆ అమ్మాయిలో ఏమాత్రం ఫెమినిటీ కనిపించలేదు పెద్దమ్మా!'' అన్నాడు కిరణ్.


''అంటే ఏంటిరా?''

''అదేంటో నేను చెప్పలేనుగానీ.. మా ఇద్దరినీ కాఫీ షాప్‌కి పంపించారు. నాకు నా పక్కన ఇంకో అబ్బాయి ఉన్నట్టే అనిపించింది తప్ప.. అమ్మాయి ఉన్నట్టే అనిపించలేదు'' అన్నాడు.

కిరణ్ ఆ మాట అన్నప్పుడు నాకు అంతగా అర్థంకానిది.. తర్వాత ధీరని చూస్తున్నకొద్దీ కొద్ది కొద్దిగా అర్థమైనట్టు అనిపించింది. నా పాత ధీర నాకు ఇంక కనిపించదని, అది బొంబాయి మహా నగరంలో ఎక్కడో తప్పిపోయిందని.

మహానగరపు జీవితమా? చుట్టూ ఉన్న పరిసరాలా? వ్యక్తులా?.. ఏది కారణమో తెలీదు. నా ధీర ఇంక పాత ధీర కాదు. దాన్ని నగరం పూర్తిగా ఆవహించింది. దాని లోని మంచిని, భయాన్ని, మొహమాటాన్ని, అలవాట్లను కొంచెం కొంచెంగా మింగిమింగి.. జీర్ణంచేసుకుని చివరకు పనికిరాని పిప్పిని మా మీదకు వదిలినట్టుంది దాన్ని చూస్తుంటే. ధీర మొహంలో ఒకలాంటి ఉదాసీనత. ఇన్‌డి ఫరెన్స్. అది జీవితం మీదో, మనుషులమీదో, తనమీద తనకో తెలియని నిర్లక్ష్యం. ఎక్కడో చదివింది..

'ఏదైనా సమస్య వస్తే పరిష్కరించు. నువ్వు పరిష్కరిం



**'నమస్తే తెలంగాణ, ముల్కనూరు సాహితీపీఠం' సంయుక్తంగా నిర్వహించిన 'కథల పోటీ-2023/24'లో రూ.3 వేల బహుమతి పొందిన కథ.**